






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

గురువారం | 30-04-2026 | పేజీలు : 04


## మహిళా సర్పంచుల భర్తల అత్యుత్సాహం, కార్యదర్శులతో ఘర్షణలు

● ఇలాగైతే గ్రామాభివృద్ధి దారి తప్పదా? అని ఆందోళనలో ప్రజలు

●మహిళ సర్పంచు భర్తల మాట వినకపోతే ట్రాన్స్‌పార్లకు యత్నాలు
●పంచాయతీ కార్యదర్శుల విధుల పట్ల చిన్న చూపు
●కొత్తగా గెలిచిన సర్పంచులకు అవగాహన లోపమే కారణమా
●సర్పంచులకు సరైన శిక్షణ ఇచ్చి ఉంటే బాగుండేదని వివిధ గ్రామాలలో అంటున్నారు.




జడ్చర్ల, ఏప్రిల్ 28 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా బయటపడు తోంది. ముఖ్యంగా మహిళా సర్పంచుల భర్తల అధిక జోక్యం, అధికార ప్రదర్శన కారణంగా కార్యదర్శులతో విభేదాలు తీవ్రరూపం దాల్చుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2 పేజీలో...

### మంత్రి వాకిటిని కలిసిన కలెక్టర్..



మక్తల్, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర): నారాయణ పేట జిల్లాకు కొత్తగా బదిలీపై వచ్చిన ప్రియాంక మంత్రి వాకిటి శ్రీహరిని బుధవారం మక్తల్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన ప్రియాంకను మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానించి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించినట్టుగా సమాచారం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్

## వనపర్తి జిల్లా పదవ తరగతి ఫలితాల్లో 97.46% ఉత్తీర్ణత

● అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

4 పేజీలో...



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక దృష్టి, విద్యా రంగంపై తీసుకున్న కృషి ఫలితంగా వనపర్తి జిల్లా ఎస్ఎస్సి ఫలితాల్లో మెరుగైన స్థానం సాధించిందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. బుధవారం పదవ తరగతి ఫలితాల విడుదల నేపథ్యంలో వనపర్తి జిల్లా 97.46% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 19వ స్థానంలో నిలిచిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని ఆధ్వర్యంలో అధికారులు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ను చాంబర్ లో కలిశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఎస్ఎస్సి (రాజ) ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 97.46 శాతం ఉత్తీర్ణతతో 19వ స్థానాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 7210 విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 7027 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక దృష్టి, విద్యా రంగంపై తీసుకున్న కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని అదనపు కలెక్టర్ స్థానిక

## పదవులు శాశ్వతం కాదని, అభివృద్ధి పనులే శాశ్వతం

– రాష్ట్రక్రీడా,పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



మాగనూరు మండలం, (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 29: మాగనూరు మండలంలోని గజరందొడ్డి ,మక్తల్ మండలం చిట్యాల, గ్రామాల మధ్య పెద్ద వాగు పై 20 కోట్ల వ్యయం తో నిర్మించతలపెట్టిన వంతెన, చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఇక్కడ ఉ ఒడే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఈ వంతెన అనివార్యమన్నారు. ఈ బ్రిడ్జి తో దాదాపు 20

2 పేజీలో...

### శ్రీ దత్త సాయి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు ప్రారంభోత్సవం

● ఎమ్మెల్యే విజయుడు



అయిజ, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో బ్రహ్మయ్య చారి ఆహ్వానం తో బుధవారం పట్టణ కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఎదురుగా నూతన శ్రీ దత్త సాయి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు ప్రారంభోత్సవంలో ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు, అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ,కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్స్, పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరివేన ప్రాజెక్టులో మట్టి మాఫియా

అనుమతి లేకుండా ఇటుక బట్టీలకు అక్రమ రవాణా



జడ్చర్ల, ఏప్రిల్ 29,విజన్ ఆంధ్ర: జడ్చర్ల మండల పరిధిలోని కరివేన ప్రాజెక్టు నుంచి ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టిని తరలిస్తు దందా జోరుగా సాగు తోంది. రెవెన్యూ,మైనింగ్, ఇరిగేషన్ శాఖల అనుమ తులు లేకుండానే రాత్రి వేళల్లో టిప్పర్లతో మట్టి తవ్వకాలు జరుగుతు ఒడటంతో స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరివేన ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో జేసీబీల సాయంతో మట్టిని తవ్వి, టిప్పర్లలో లోడ్ చేసి నేరుగా పరిసర ప్రాంతాల్లోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ప్రభుత్వానికి పెనాల్టీ చెల్లించకుండా, ఎలాంటి అనుమతులు పొందకుండానే ఈ అక్రమ రవాణా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. టిప్పర్ ఓనర్ మహమ్మద్‌తో పాటు తవ్వకాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి టిప్పర్లు, జేసీబీలను సీజ్ చేయాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టులో మట్టి తవ్వకాల వల్ల నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోందని, భవిష్యత్తులో ఆయకట్టు రైతులకు సాగునీటి

2 పేజీలో...

## బైపాస్ బాధితులపై 'ఇందిరమ్మ' చూపు పడేనా?

విడతలో మొండిచేయి... రెండో విడతలోనైనా న్యాయం?


●29 కుటుంబాలు ప్రభావితం
చారకొండ మండలంలో బైపాస్ రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లు కూల్చివేయబడటంతో 29 కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి.

●మొదటి విడతలో విస్మరణ
బైపాస్ బాధితుల పేర్లు ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత లబ్ధిదారుల జాబితాలో చోటు పొందలేదు.

● రెండో విడత పై ఆశలు
రెండో విడతలో అయినా తమను చేర్చాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

●న్యాయం కోసం డిమాండ్
ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తక్షణ ప్రాధాన్యత ఇచ్చిఇళ్లు కేటాయించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి పేరిట వేయబడిన బైపాస్ రోడ్డు... ఒకవైపు రవాణా సౌలభ్యం తెచ్చినా,మరోవైపు పలువురు కుటుంబాల జీవితాలను రోడ్డున పడేసింది. దశాబ్దాలుగా ఆశ్రయంగా నిలిచిన ఇళ్లు క్షణాల్లో కూల్చివేయబడగా, ఇప్పుడు ఆ కుటుంబాలు ఆశ్రయం కోసం అల్లాడుతున్నాయి.




### చికిత్సలో ఉన్న ప్రతి రోగిని ప్రతినెలా ఫాలోఅప్ చేయాలి

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29: వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ఆదేశానుసారం, జిల్లా ఎన్సిడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎన్సిడీ రాష్ట్ర సమన్వయ అధికారి డాక్టర్

### నీలహళ్లిలో కలుషిత నీటి కలకలం..

● నీటి పరీక్షల కోసం ల్యాబ్‌కు శాంపిల్స్
● అప్రమత్తమైన అధికారులు, గ్రామస్తులు

ధరూర్ ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో బుధవారం మిషన్ భగీరథ తాగునీరు కలుషితం కావడం తీవ్ర కలకలం రేపింది. గ్రామంలోని రెండు వాటర్ ట్యాంకులలో ఒకటైన పాత

# మహిళా సర్పంచుల భర్తల అత్యుత్సాహం, కార్యదర్శులతో ఘర్షణలు..

1 పేజీ తరువాయి

**– భర్తల పెత్తనం... కార్యదర్శులకు ఇబ్బందులు**

పదవిలో మహిళలు ఉన్నప్పటికీ, నిర్ణయాలు మాత్రం భర్తల చేతుల్లోనే సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ మాట వినలేదనే కారణంతో కొందరు కార్యదర్శులను బదిలీ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది.

ఇది అధికార వ్యవస్థలో అనవసర ఒత్తిడులు, అవమానాలకు దారితీస్తోందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– విధుల పట్ల చిన్నచూపు... ఘర్షణలకు దారితీస్తున్న వైఖరి**

పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలను పట్టించుకోకపోవడం, వారిని తక్కువగా చూడడం వల్ల పరస్పర విభేదాలు పెరుగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఈ వివాదాలు ఎమ్మెల్యే స్థాయి వరకు వెళ్లిన ఘటనలు కూడా చోటుచేసుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

**– అవగాహన లోపమే మూల కారణమా?**

కొత్తగా ఎన్నికైన సర్పంచులకు, ముఖ్యంగా వారి కుటుంబ సభ్యులకు స్థానిక పరిపాలనపై సరైన అవగాహన లేకపోవడం ఈ సమస్యలకు ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

సర్పంచుల శిక్షణలో కార్యదర్శులతో సమన్వయం, బాధ్యతల విభజనపై సరైన మార్గదర్శకాలు ఇవ్వలేకపోవడం కూడా లోపంగా భావిస్తున్నారు.

**– సమన్వయమే అభివృద్ధి మార్గం**

పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్, కార్యదర్శి ఒకే రథం రెండు చక్రాల్లా కలిసి పనిచేయాలి. కానీ ఈగో సమస్యలు, చెప్పుడు మాటలు, పెత్తందారీ ధోరణి వల్ల గ్రామాభివృద్ధి నెమ్మదించడమే కాకుండా నిధుల వినియోగం కూడా దెబ్బతింటోంది.

– "సర్పంచ్ ఆదేశిస్తే ఎందుకు వినాలి?" అన్న వైఖరి కార్యదర్శుల్లో ఉండకూడదు.

– "తానే అన్నీ" అన్న అహంకారం సర్పంచుల్లో ఉండకూడదు.

ఈ రెండు వైఖరులు మారితేనే గ్రామాలు గాంధీ కలలుగన్నట్టుగా అభివృద్ధి దిశగా పయనిస్తాయని ప్రజలు భావిస్తున్నారు.

## భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగులకు అవగాహన




వనపర్తి, విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29:సమాజంలో సురక్షిత వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని కార్యాలయాల్లో లింగ సమానత్వం, మహిళల గౌరవం ప్రతి సంస్థ బాధ్యతగా భావించాలని వనపర్తి డీసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్ అన్నారు.ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలలో సందర్భంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. భరోసా, ఏహెచ్‌టీయూ, షీ టీం సంయుక్తంగా ఉద్యోగులు, సిబ్బంది, సంస్థల ప్రతినిధులకు లింగ సమానత్వం, సైబర్ నేరాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు.డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం. తెలియని లింకులు, కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలనీ కార్యాలయాల్లో మహిళలపై ఎటువంటి వేధింపులు జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని, లింగ సమానత్వం ప్రతి సంస్థలో అమలు కావాలని కోరుతున్నాము. సురక్షితమైన పని వాతావరణం ఏర్పడితేనే సంస్థలు అభివృద్ధి సాధిస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్,మల్లికార్జున్, ఏ హెచ్ టి యు ఎస్సై,అంజద్, సైబర్ క్రైమ్ ఎస్సై,రవి ప్రకాష్, భరోసా కోఆర్డినేటర్, శిరీష, షీ టీం సిబ్బంది, శ్రీనివాసులు, శ్రీశైలం, యాజిరెడ్డి,సైబర్ క్రైం, సిబ్బంది, విజయ్, లోకేష్, పవన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చిన్నంబావిలో ఇంధన కష్టాలు: బంకుల వద్ద వాహనదారుల క్యూ..!



చిన్నంబావి, ఏప్రిల్ 29:(విజన్‌ఆంధ్ర ) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో పెట్రోల్, డీజిల్ కొరత వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గత వారం రోజులుగా మండలంలోని బంకుల్లో నిల్వలు లేక వెలవెలబోయిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో నిన్న ఉదయం భారత్ పెట్రోలియం (బిపిసిఎల్) బంకుకు స్టాక్ వచ్చిందన్న సమాచారంతో వాహనదారులు ఒక్కసారిగా అక్కడికి చేరుకున్నారు. మళ్లీ ఎక్కడ స్టాక్ అయిపోతుందోనన్న ఆందోళనతో అందరూ ఒకేసారి ఎగబడటంతో, వచ్చిన పెట్రోల్ నిల్వలు కేవలం ఒక్క రోజులోనే ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం మండలంలో ఉన్న ఇండియన్ ఆయిల్ బంకులో ఇంకా స్టాక్ రాకపోవడం, ఉన్న భారత్ పెట్రోల్ బంకులో కూడా నిల్వలు అయిపోవడంతో వాహనదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రెండు బంకులు ఉన్నప్పటికీ ఇంధనం అందుబాటులో లేకపోవడంతో నిత్యం ప్రయాణాలు చేసేవారు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఇంధన సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

● స్పెషల్ ఆఫీసర్ చెన్నయ్య

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29:జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ చెన్నయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సమక్షంలో తహసీల్దార్లు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు)తో ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఓటర్ మ్యాపింగ్ పురోగతిని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్, జిల్లాలో ప్రక్రియ నెమ్మదిగా సాగుతున్న కారణాలపై ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ 70 శాతం మాత్రమే పూర్తయిందని అన్ని మండలాల్లో ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.వచ్చే కొద్ది రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తామని, అప్పటికీ మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మ్యాపింగ్ శాతం గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

ఇబ్బందులు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ల వల్ల గ్రామీణ రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. ఈ అక్రమ దందాపై ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు వెంటనే స్పందించాలని, జెసిబి లతో తవ్వకాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి టిప్పర్లు, జేసీబీలను సీజ్ చేయాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


1 పేజీ తరువాయి

## పదవులు శాశ్వతం కాదని, అభివృద్ధి పనులే శాశ్వతం

♦ రాష్ట్రక్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

గ్రామాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు.ఇక్కడ వంతెనను నిర్మించడం నా బాధ్యతని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాలకు సాగు నీరు అందించే లక్ష్యం తూగో బ్యారేజి కం బ్రిడ్జి నిర్మాణన్ని చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.వ్యవసాయం చేసి మన ప్రాంత రైతాంగం ఆర్థికంగా ఎదగాలన్నారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్య మంత్రులతో మాట్లాడి 710 కోట్ల తో కొల్పూర్ వద్ద మిని జూరాల ప్రాజెక్ట్ కు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.నేను మీ మధ్యలో పెరిగిన వాడినని.... ఇక్కడి ప్రాంతాల సమస్యలు ప్రతీది తెలుసని తెలిపారు. సమస్యలను పారద్రోలి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని హామీనిచ్చారు.మక్తల్ లో ఇప్పటికే 150 పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ, కోర్టు, మక్తల్ – నారాయణపేట నాలుగు లేన్ ల రహదారి విస్తరణ, మక్తల్ స్టేడియం లాంటి అభివృద్ధి పనులకు దాదాపు 1000 కోట్లు తెచ్చామని గుర్తు చేశారు.రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలియజేశారు.ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల తర్వాత మనందరి చూపు అభివృద్ధి పైనే ఉండాలన్నారు.అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. వారు అభివృద్ధికి సహకరించకపోగా తన పై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు.తాటాకు చప్పుళ్లకు తాను భయపడనని మంత్రి శ్రీహరి తెగేసి చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికీ డబల్ బెడ్రూమ్ లు రాలేదని ఇప్పుడు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ సర్పంచ్ రహమత్ పాషా, గజరం దొడ్డి సర్పంచ్ రాములు, మక్తల్ మార్కెట్ కమిటి చైర్మన్ రాధాలక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణా రెడ్డి, మక్తల్, మాగనూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్త వివాహానికి హాజరైన మాజీ మంత్రి



గోపాల్ పేట, (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 29:టిఆర్ఎస్ కార్యకర్త వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. బుధవారం మండలంలోని గోపాల్ పేట కు చెందిన మదిగిన రమేష్ వివాహానికి టిఆర్ఎస్ నాయకులు,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. సుఖ సంతోషాలతో ఉండాలని అక్షంతలు వేసి దీవించారు కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ సురేందర్ జాంగిర్ మతిన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బైపాస్ బాధితులపై..'ఇందిరమ్మ' చూపు పడేనా?

1 పేజీ తరువాయి



**రోడ్డెక్కిన బతుకులు... 29 కుటుంబాల దుస్థితి**

చారకొండ మండలంలో బైపాస్ నిర్మాణం కారణంగా 29 కుటుంబాలు తమ గూళ్లను కోల్పోయాయి.

తమ సొంత ఇంటి మట్టిపాలు కావడంతో, ప్రస్తుతం వారు అద్దె ఇళ్లు, బంధువుల వద్ద ఆశ్రయం తీసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

"ఇల్లు పోయింది... జీవితం కూడా అస్తవ్యస్తమైంది" అనే ఆవేదన ప్రతి బాధితుడి మాటల్లో వినిపిస్తోంది.

**మొదటి విడతలో నిరాశ... ఎంపికలో పేర్లు గల్లంతు**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై బాధితులు ఆశలు పెట్టుకున్నారు.

కానీ మొదటి విడత ఇళ్ల కేటాయింపులో తమ పేర్లు లేకపోవడం వారికి తీవ్ర నిరాశ కలిగించింది.

అత్యవసరంగా ఇళ్లు అవసరమైన తమలాంటి వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**రెండో విడతపై ఆశల దీపం**

"మా ఇళ్లు కూల్చేశారు... ఇప్పుడు అద్దె చెల్లించలేక, కొత్త ఇల్లు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నాం" అని బాధితులు వాపోతున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రెండో విడతలో తమకు ఇళ్లు కేటాయించాలని వేడుకుంటున్నారు.వారి ఆశలు ఇప్పుడు పూర్తిగా రెండో విడతపైనే నిలిచాయి.

**పునరావాసం బాధ్యత ఎవరిది?**

రోడ్డు విస్తరణ కోసం ఇళ్లు సేకరించినప్పుడు, బాధితులకు పునరావాసం కల్పించడం యంత్రాంగపు బాధ్యత.ప్రత్యేక కోటా కింద ఇళ్లు కేటాయించే అవకాశం ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు మందగిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి."అభివృద్ధి పేరుతో ప్రజలను నిరాశ్రయులను చేయడం సరైన పద్ధతా?" అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ప్రభుత్వం స్పందించాల్సిన సమయం ఇదే**

బైపాస్ బాధితుల సమస్యలు ఇక ఆలస్యం చేయలేనివి.

వారి కష్టాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఇందిరమ్మ ఇండ్ల పథకం నిజంగా అవసరమైన వారికి చేరాలంటే, ఈ కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని స్థానికులు కోరుతున్నారు.



చారకొండ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో బైపాస్ రోడ్డు బాధితులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. గూడు కోల్పోయిన మాకు నీడ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలని అన్నారు..

– కిరణ్ నల్ల బైపాస్ బాధితుడు

# గ్రామంలో నీటి సమస్యను తీర్చాలి..



మానవపాడు ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం మానవపాడు గ్రామ సర్పంచ్ నూకల ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం మిషన్ భగీరథ వాటర్ ఈఈ. పరమేశ్వరి ని కలిసి మానవపాడు మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీరును అన్ని వార్డుల ప్రజలకు అందించాలని వినతిపత్రం అందజేశారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని తమ గ్రామానికి నీరును సకాలంలో అందించి ప్రజల దాహార్తి తీర్చాలన్నారు.ఇట్టి విషయంపై ఈఈ. కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్రప్రసాద్, గ్రామ నాయకులు మురళీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ భర్త నాగ శేషు, సాయిబాబా, లక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిరక్షణకు 22వ రోజు రిలే దీక్షలు

- స్పందించని అధికారులపై ఆందోళనకారుల ఆగ్రహం



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర) మహబూబ్‌నగర్ పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన సర్వే నంబర్లు 247 ఽ 250 భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని డిమాండ్ చేస్తూ, అలాగే అంబేద్కర్ భవనాన్ని నిలిపివేయాలని కోరుతూ ఎస్సి సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 22వ రోజుకు చేరుకున్నాయి. వెంటనే సమస్యను పరిష్కరించి భూములను రక్షించాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాపగల్ల కొండయ్య, మల్లగళ్ల సురేందర్, బుక్కి రాములు, కుంటి కేశవులు, ఆటో జయన్న, వెంకటేష్, మంగని శ్రీనివాసులు, శ్రీరాములు, కాన్షిరాం, కొమ్ము కొండయ్య, బందరి రాములు, నాగరాజు, రాజారామ్, కామరాం తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావుల

వనపర్తి రూరల్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 29:సీనియర్ జర్నలిస్ట్ మధు గౌడ్ మాతృమూర్తి నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కదుకుంట్ల గ్రామంలో కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే జానీమియా కుటుంబ సభ్యులను రావుల చంద్రశేఖరరెడ్డి పరమార్శించినారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న చింతకుంట.ఆంజనేయులు, చింతకుంట.శ్రీనివాసులు వారి ఇంటి దగ్గర పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు.రావుల వెంట నందిమల్ల.అశోక్,సయ్యద్. జెమిల్,నందిమల్ల.రమేష్,ముద్దుసార్ ,మోహన్,సంపత్ తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం పరిశీలన

- అదనపు కలెక్టర్ శీను

మరికల్, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర): నారాయణపేట జిల్లా మరికల్ మండలం కేంద్రంలో పీలేరగ్రామ సింగల్ విండో కార్యాలయం కొనుగోలు కేంద్రంలో



బుధవారం మదనపు కలెక్టర్ శీను పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యమును రైతులు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ధాన్యం విక్రయించుకునే సరైన మద్దతు ధర పొందాలన్నారు కేంద్రంలో తీసుకువచ్చే ధాన్యం రైతులు ఆరబెట్టుకునే తాలూ లేకుండా జాగ్రత్త పడాలన్నారు తరలించాలని అధికారులకు ఆదేశించారు ఏ గ్రేడ్ ధాన్యంకు క్వింటాలకు 2389 రూపాయలు సాధారణ ధాన్యంకు 2369 రూపాయలు సన్న రకం దాన్యం కు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకోటి విజయకుమార్ పరశురామ్ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ అధ్యక్షులు విరామల్లు



గోపాల్ పేట,(విజన్ ఆంధ్ర)ఏప్రిల్ 29:గోపాల్ పేట మండలంలోని మున్నూరు గ్రామానికి చెందిన లావణ్య రక్తహీనతతో బాధపడుతుందని విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాల్లు ఎనిమిది వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా అదనపు ఎస్పీని కలిసిన ఫింగర్ ప్రింట్స్ నూతన ఎస్పై

- నేరాల ఛేదనలో క్లూస్ టీం కీలకం మార్గం
- జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29:ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడం ద్వారా పోలీసుశాఖపై విశ్వాసాన్ని పెంచాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల దర్యాప్తులో ఖచ్చితత్వం సాధించాలని వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా స్పష్టం చేశారు. బుధవారంవనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫింగర్ ప్రింట్స్ విభాగంలో నూతన ఎస్పైగా బాధ్యతలు స్వీకరించిన పింకీ కుమారి అదనపు ఎస్పీ రాజేష్ మీనా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఎస్పీ నూతన ఫింగర్ ప్రింట్ ఎస్పై కి శుభాకాంక్షలు తెలియజేశారు.సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఫింగర్ ప్రింట్ ఎస్పైగా విధులు నిర్వహించిన పింకీ కుమారి, బదిలీపై వనపర్తి జిల్లాకు నియమితులయ్యారు.వనపర్తి ఫింగర్ ప్రింట్ ఎస్పైగా సేవలందించిన రవిసాగర్ జిల్లాకు నాగర్ కర్నూల్ బదిలీపై వెళ్లారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేరం జరిగిన ప్రదేశంలో క్లూస్ టీం కీలక పాత్ర పోషిస్తుందని, ఆధారాలను శాస్త్రీయంగా సేకరించడం ద్వారా నేర దర్యాప్తు వేగవంతం అవుతుందని తెలిపారు. నేరాలను త్వరితగతిన ఛేదించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచాలని హితవు పలికారు.

## హిందూ సమ్మేళనకు ప్రతి హిందువుకు ఆహ్వానం

అయిజ,ఏప్రిల్ 29( విజన్ ఆంధ్ర):ఐజ మున్సిపాలిటీలో 30వ తారీకు గురువారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ఎం.బీ.ఆర్ ఫంక్షన్



హాల్ నందు ఆధ్యాత్మిక ప్రసంగం శ్రీ శ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామీజీ వేదాంత, గీత శివ ఫౌండేషన్ శ్రీ ఏమిరెడ్డి హిందూ ఆత్మబంధువు శ్రీనివాస్ మానవీయ విభాగ సంగ్ చాలకులు పాల్గొని హిందువుల యొక్క రక్షణ విధి విధానాలపై బాసించడం జరుగుతుందని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆచార్య సంపర్గ్ ప్రముక్ చక్రవర్తి చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. హిందూ బంధువులు అందరూ ఐకమత్యతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరికి విన్నవిస్తూ చక్రవర్తి చార్యులు భరత్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వ బడులే – ప్రగతికి బాటలు

విజన్ ఆంధ్ర , మిడ్జిల్, ఏప్రిల్ 29:మిడ్జిల్ మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలిక విద్యాలయం- మిడ్జిల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా అని మిడ్జిల్ కెజిబివి విద్యార్థిని కే.దీపిక ఘన విజయంతో నిరూపించింది. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కే.దీపిక 544 మార్కులు సాధించి, 2. అరుణ 513, బిందు 509,శిరీష 506, పవిత్ర 489, దివ్య 48,. ప్రజ్ఞ 466, అక్షిత 453, హిమజ, జ్యోతి 451 , ప్రభుత్వ విద్యలోని నాణ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు , విద్యాభిమానులు దీపిక,అరుణ లను అభినందిస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని పెంచినందుకు వారికీ తల్లిదండ్రులను శ్లాఘించారు.

## ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన

- గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాన్ రెడ్డి ఆయనను పరామర్శించారు.సురేష్ గౌడ్ నివాసానికి వెళ్లిన గోలి శ్రీనివాస్ రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయనకు ఆర్థిక సాయం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, శ్రీను, రమేష్, రామకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్

- ఎంపీడీవో నాగేందర్



కొల్లాపూర్ ఏప్రిల్ 29 : (విజన్ ఆంధ్ర) ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ వేసింది అయితే పెంట్లవెల్లి మండలం లో ఉన్న వివిధ గ్రామాల నుండి 29 మంది ఎస్సీ కులానికి చెందిన దరఖాస్తుదారులు వివిధ రకాల లోన్లకు దరఖాస్తు చేసుకున్నారు. వారికి బుధవారం పెంట్లవెల్లి మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న రైతు వేదికలో మండల అధికారులు బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. పెంట్లవెల్లి మండలానికి 7 యూనిట్లు మంజూరైనట్లు మండల ఎంపీడీవో లబ్ధిదారులకు తెలియజేశారు. 29 మంది దరఖాస్తుదారులలో 16 మంది మాత్రమే ఇంటర్వ్యూకు హాజరయ్యారని, మిగతా 13 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరు కాలేకపోయారని, ఇంటర్వ్యూకు హాజరైన సభ్యులలో అర్హులైన వ్యక్తులకే లోన్లను ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరైన దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను బ్యాంకు అధికారులు,ఎంపీడీవో లు కలిసి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు మండల ఏపీఎం దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండలంలో పదో తరగతి ఫలితాల ప్రభంజనం

- 99.54% ఉత్తీర్ణతతో రికార్డు విజయం

చిన్నంబావి, ఏప్రిల్ 29: (విజన్ఆంధ్ర): పదో తరగతి ఫలితాల్లో చిన్నంబావి మండలం వ్యాప్తంగా పరీక్షలకు హాజరైన 218 మంది విద్యార్థులలో 217 మంది ఉత్తీర్ణులై 99.54% అద్భుతమైన ఫలితాలను నమోదు చేయడం విశేషం. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు (జెడ్.పి.హెచ్.ఎస్) ప్రైవేట్ విద్యాసంస్థకు దీటుగా ఫలితాలు సాధించి, తమ ప్రత్యేకతను చాటుకున్నాయి. ఇందులో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో సత్తా చాటగా, తెలుగు మీడియం విద్యార్థులు సైతం దీటైన ప్రతిభ కనబరిచారు. మండల స్థాయి టాపర్లుగా అన్వేష్ (549), కావ్య శ్రీ (543) మరియు టి. చందన (540) నిలిచి మండల కీర్తిని దశదిశలా చాటారు. ఈ విజయాల్లో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణతను సాధించి విద్యా కుసుమాలను వికసింపజేశాయి. పాఠశాలల వారీగా చూస్తే బెమిని నందిని (532), పి. విఘ్నేష్ (524), గ్రీష్మ (520), ఎం. వైష్ణవి (514) మరియు కె. భరత్ (501) వంటి విద్యార్థులు అత్యుత్తమ స్కోర్లతో పాఠశాల టాపర్లుగా నిలిచారు. మండల స్థాయిలో మూడో స్థానం (540/600 మార్కులు) సాధించిన కస్తూర్బా విద్యార్థిని టి. చందన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది.


## మహబూబ్‌నగర్‌లో డివైన్ గ్రేస్ హై స్కూల్ ఘన విజయాలు

మహబూబ్ నగర్ అర్బన్, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్రా):పట్టణంలోని కమలానెహ్రూ కాలనీలో ఉన్న డివైన్ గ్రేస్ హై స్కూల్ పదవ ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించింది. అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్స్‌గా పి. శ్రీహర్షిణి 600లో 557,జి. శ్రీజ 549 , పి. రాఘవ 548 సాధించారు.విద్యార్థుల ఈ ప్రతిభ పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల కృషి ఫలితమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## నీలహళ్లిలో కలుషిత నీటి కలకలం..

1 పేజీ తరువాయి

ట్యాంక్ నుండి ఉదయం నీటి సరఫరాను విడుదల చేయగా, ఆ నీటి నుంచి వింత దుర్వాసన రావడాన్ని గ్రామస్తులు గుర్తించారు. వెంటనే స్పందించిన ప్రజలు లైన్మెన్‌కు సమాచారం అందించారు. దీంతో



అధికారులు నీటి సరఫరాను నిలిపివేసి, ట్యాంక్‌లోని నీటిని పూర్తిగా ఖాళీ చేయించారు. కాగా, ఈ నీటిని తాగిన కొందరు గ్రామస్తులు వాంతులు, విరేచనాలకు గురైనట్లు సమాచారం అందుతోంది.ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ రంగారెడ్డి స్పందిస్తూ నీటిలో దుర్వాసన వస్తుందన్న ఫిర్యాదు అందగానే సరఫరా నిలిపివేయించామని తెలిపారు. నీటి నాణ్యతను పరీక్షించేందుకు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని, రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి సంఘటన ఎప్పుడూ జరగలేదని పంచాయతీ కార్యదర్శి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రెండు ట్యాంకులు ఉండగా కేవలం ఒకే ట్యాంక్ నీరు ఇలా రావడం పలు అనుమానాలకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు.అందరూ తాగే మిషన్ భగీరథ నీరు ఇలా కలుషితం కావడం ప్రాణాలకు ముప్పుగా మారుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## నాలుగు నెలల అవిశ్రాంత పోరాటం

- రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పిఎసిఎస్ చైర్మన్లకు శుభవార్త

ఐజ, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):14 ఫిబ్రవరి 2025 రోజు ఏ పాలకోర్గమైతే



ఎక్స్టెన్షన్ తీసుకుందో ఆ పాలకవర్గాలన్నీ కూడా తిరిగి పదవి బాధ్యతలు చేపట్టాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు విలువరించింది. నిన్ననే పిఎసిఎస్ పాలకవర్గాలను రద్దు చేస్తూ అఫీషియల్ పర్సన్ ఇన్చార్జిలుగా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన 597 జీవోను ప్రభుత్వమే ఉపసంహరించుకున్న దరిమెల పాలకవర్గాల పునర్ పదవి బాధ్యత చేపట్టడానికి మార్గం సుగమయింది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ప్రతిష్టకు, విచ్ఛిన్నం కాకుండా కృషిచేసిన పలు జిల్లాల పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం నాయకులకు, మన అడ్వకేట్ బుచ్చిబాబు అలియాస్ బుచ్చిరెడ్డి కి ఉమ్మడి పాలమూరు జిల్లా పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# త్వరలో 220 కేవీ సబ్ స్టేషన్ భూమి పూజ

♦ రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభి వృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్, ఏప్రిల్ 29( విజన్ ఆంధ్ర ):గ్రామాలు బాగుపడితేనే ప్రాంతం రాష్ట్రం దేశం బాగుపడ్తుందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభి వృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ మండలం గోలపల్లి నుండి మంథన్ గోడ్ రోడ్డుకు ఒక కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన నూతన వంతెన నిర్మాణానికి గొల్లపల్లి సర్పంచ్ సూర్య కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండున్నర ఏళ్లలో అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాల గురించి చర్చించాలని గ్రామాల్లో ప్రజలు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన విద్యుత్ సమస్య లేకుండా మక్తల్‌కు 220 కేవీ సబ్ స్టేషన్‌ను త్వరలో తీసుకొస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు గోలపల్లి గ్రామ సర్పంచ్ సూర్యకుమార్, మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## బీచుపల్లి గురుకుల పాఠశాలో 10వ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత

అలంపూర్ ఏప్రిల్ 29( విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి గురుకుల పదవ తరగతి ఫలితాలలో 75 మంది పరీక్షకు హాజరు కాగా 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అందులో 551 నుండి 600 లోపు 27 మంది విద్యార్థులు, 501 నుండి 550 మధ్యలో 38 మంది, 450 నుండి 500 మధ్యలో 7 మంది,450 మార్కులకు తక్కువగా 3, జోగులాంబ గద్వాల జిల్లాలోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిట్లు బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసు తెలియజేశారు . విద్యార్థులు 600 మార్కులకు గాను కోలే అశోక్, పి సాంబశివుడు, ఎస్ స్టీవెన్ సన్, పానుగంటి రిషి, వి తరుణ్ తేజ, మూడవత్ చరణ్, కే అఖిల్ 581,569,569, 568, 568,566 100% ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాలు సాధించడం జరిగింది.

## పదవ తరగతి ఫలితాలలో తాటికొండ విద్యార్థుల ప్రభంజనం

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర) పదవ తరగతి ఫలితాలలో తాటికొండ పాఠశాల విశిష్ట ఫలితాలు సాధించింది. మొత్తం 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, అందరూ ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. బాలు యాదవ్ బాయ్ తెలిపారు. తెలుగు మీడియం విభాగంలో పాఠశాల విద్యార్థి పి. శ్రీకాంత్ 564 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు.మహేందర్ -561,శివాని -555 , జయరాం -552 మార్కులు సాధించారు.

## వనపర్తి జిల్లా పదవ తరగతి ఫలితాల్లో 97.46% ఉత్తీర్ణత

1 పేజీ తరువాయి

సంస్థలు పేర్కొన్నారు. గతేడాది ఎస్ఎస్సి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 29వ స్థానంలో ఉన్న వనపర్తి జిల్లా ఈసారి 10 స్థానాలు మెరుగుపడడం విద్యాశాఖ కృషికి నిదర్శనమని తెలిపారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖిమ్యా నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారులను, ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్మ ఘని, సంబంధిత సిబ్బందిని శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యాశాఖ సిబ్బంది సమిష్టి కృషితో జిల్లా మంచి స్థానం సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడిన విషయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## పదో ఫలితాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులను సన్మానించిన

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్ విద్యార్థినీలు 600 మార్కులకు శ్రీ నవ్య 586 మార్కులు సాధించినది.అక్షయ్ కుమార్ 574, సోఫియా 571 మార్కులు లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా



సత్కరించారు.పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో గద్వాల పట్టణంలో వివిధ పాఠశాలలు విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ నాగులు యాదవ్, రామలింగేశ్వర కామ్లే, చంద్రశేఖర్, వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు బంగి సుదర్శన్, షుకుర్, ఇసాక్, గంట రమేష్ ఇలియాజ్, ప్రిన్సిపల్ బీచుపల్లి, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవలో ఆత్మకూర్ శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థుల విజయభేరి


వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 – 2026 విద్యాసంవత్సరంలో విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ఆత్మకూరు శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.పరీక్షకు 70 మంది విద్యార్థులు హాజరుకాగా వంద శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ





మార్కులతో విజయ డంకా మోగించిన శ్రీ వాణి హైస్కూల్ ఆత్మకూరు విద్యార్థులు.పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటారని అన్నారు. విజయకేతనం ఎగురవేసిన శ్రీ వాణి హై స్కూల్ – ఆత్మకూర్ విద్యార్థులు.సి .దీప్తి 579 ,ఎస్.కె.బోజుడు 575 ,బి.అనూకి.572 అత్యుత్తమ మార్కులతో ప్రతిభ కనబరచి,పాఠశాలకు ఘనకీర్తిని అందించిన విద్యార్థులను అభినందించిన పాఠశాల అడ్వైజర్ టి.జె విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ గంగాధర్ , లత, విపి.అభిలాష మరియు ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్, నజీమ్, నోఫెల్, సతీష్ , వెంకటేష్,రాదామని తదితర ఉపాధ్యాయులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపిన పాఠశాల ప్రిన్సిపాల్.

# పదవ ఫలితాల్లో కొత్తకోట నివేదిత విద్యార్థుల విజయ దుందుభి...



కొత్తకోట విజన్ ఆంధ్ర ఏప్రిల్ 29:వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలోని నివేదిత హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో కొత్తకోట పట్టణ మొదటి రెండవ ర్యాంకులు సాధించారు. సుమియా నాజ్ 572/ 600, జి నిఖిల్ కుమార్ గౌడ్ 570/600 మార్కులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆకుల లక్ష్మి. కొత్తకోట పట్టణ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను, ఉత్తమ ఫలితాల కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల విజయంలో తమ వంతు పాత్ర వహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు

## మహబూబ్‌నగర్‌లో
# న్యూ రిషి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్రా)మహబూబ్‌నగర్ పట్టణంలోని



న్యూ రిషి స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సంవత్సరం ఎస్సెస్సీ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు పొందారు.పాఠశాలకు చెందిన విద్యార్థి బి. కార్తికేయ రెడ్డి 600 గాను 594 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గాఅలాగే వి. సాయికత్ 586 మార్కులు, జి. దివ్య శ్రీ 582 మార్కులు, చే. జేష్వంత్ మరియు ఎస్. సాయి కీర్తన తలా 580 మార్కులు సాధించారు.ఇతర విద్యార్థుల్లో జె. శ్రీనిధి 580, కె. అజయ్ వరథన్ రెడ్డి 576, ఎం. నవ్య శ్రీ 575, జె.కె. సౌజన 574, ఎస్. అంజనేయులు 573 మార్కులు సాధించి మంచి ఫలితాలు సాధించారు.ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## పదవ ఫలితాల్లో కాకతీయ మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా..

పదవ తరగతి ఫలితాలలో దేవరకద్ర మండలంలోని అత్యధిక మార్పు సాధించి మండల టాపరుగా నిలిచింది. 600 మార్కులు గాను 568 మార్కులతో సుమయ్య మండలంలోని మొదటి స్థానాన్ని సాధించింది. 500 కు పైగా 21 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించారు. అలాగే 100% ఫలితాలు సాధించినట్లు యాజమాన్యం ప్రకటించింది. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన సుమయ ను పాఠశాల కరస్పాండెంట్ రాయిరెడ్డి, ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల)100% ఫలితాలు

గద్వాల ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలికలు-1 , ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, విద్యా సంస్థకు గౌరవాన్ని తీసుకువచ్చిందని పాఠశాల ప్రిన్సిపల్ భవాని ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని, వీరిలో వి. సింధుజ 600 మార్కులకు గాను 567 మార్కులు సాధించి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినిగా నిలిచిందని తెలిపారు.ప్రిన్సిపల్ ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అక్బర్ పాషా ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి కారణమైన బోధన, బోధనేతర సిబ్బందికి వారి కృషి, నిబద్ధత, మార్గదర్శకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



వి.సంజన 582/600

# వనపర్తి జిల్లాలో ప్రభంజన సృష్టించిన సివి రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థులు

♦ జిల్లా స్థాయిలో రెండోవ ర్యాంకు. పట్టణ స్థాయిలో మొదటి

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29: పదవ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని సివి రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజన సృష్టించారు.పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థి వి.సంజన 582/600 మార్కులు సాధించారు. వనపర్తి జిల్లా స్థాయిలో రెండోవ ర్యాంక్, పట్టణ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి విజేతగా నిలిచారని అన్నారు. సివి రామన్ టాలెంట్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు విజయం సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను కరెస్పాండంట్ డాక్టర్.ఎల్ . మురళీధర్, అకాడమిక్ అడ్వైసర్ . అబ్దుల్ సత్తార్, డైరెక్టర్ . కె. నవీన్ కుమార్ రెడ్డి లు అభినందించారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రతి కనబరిచిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

## పదవ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన పెబ్బేర్ స్కూల్ విద్యార్థులు

పెబ్బేరు, ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర):తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ లో బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో రికార్డ్ సృష్టించారు. ఈ సంవత్సరం 96 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో రాయగా 96 మంది ఉత్తీర్ణులయ్యారు.పూరు హర్షిత 577 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యున్నత ర్యాంక్ ను సాధించారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు. మెహనాజ్ 535 మార్కులు పూరు భార్గవి 534, బి.శ్రీజ 531, జి హర్షిత 529 , కె.పూజ 528 ,
బి హర్షిత 525 , బి కావ్యామృత 520, సుమేరా తస్లీమ్ 514 లు సాధించారు. బి హర్షిత ఇంగ్లీషులో 100కు 100 సాధించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు 100% ఫలితాలతో అత్యధికంగా 577 మార్కులు సాధించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు

**పెబ్బేర్ మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్లో** అనుష 563, హైమావతి 559, వైష్ణవి 552, సుస్మిత 552, వడ్ల శ్లోకం 552, సదుర్ల హర్షిత 551, పెబ్బైరు కస్తూరిబా స్కూల్లో అంకిత 532, రేఖ 527, శ్రావణి 524, భార్గవి 520, **జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో** జయ కుమార్ 543, చరణ్ కృష్ణ 507, మురళి 500 ఇంతకుముందు కంటే ఈసారి మంచి రిజల్ట్ సాధించామని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.



జి హర్షిత 529



మెహనాజ్ 535



భార్గవి 534



బి.శ్రీజ 531

# పదో ఫలితాల్లో అనూస్ అకాడమీ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 29:వనపర్తిలోని అనూస్ అకాడమీ పాఠశాల విద్యార్థులు తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. విద్యార్థుల విజయానికి కృషిచేసిన పాఠశాల డైరెక్టర్ అనుజ్ఞ రెడ్డి , కరస్పాండెంట్ అరుణ, ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి లను పాఠశాల డైరెక్టర్ అనుజ్ఞాన్ రెడ్డి అభినందించారని,ప్రవళిక – 573,వి. సాయి సృజన – 566.బి. విష్ణు ప్రియ, ఎం. మీనాక్షి లు 556, శృతి 550 ,సి. సుకృత, అక్షరలు – 547,500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు మంది 56 ఉన్నారు.మొత్తం ఫలితాలు – 100% పాస్ అయ్యారన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

1 పేజీ తరువాయి



ఓసి హాజరై, జిల్లాలో అమలవుతున్న ఎన్సిడీ కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఆయన ముఖ్యంగా ఎన్సిడీ స్క్రీనింగ్‌ను 100% పూర్తి చేయాలని,ఏఎన్ఎం లు రిఫర్ చేసిన ప్రతి కేసును వైద్యాధికారులు పరిశీలించి తగిన చికిత్సలో (ఆన్ ట్రీట్మెంట్ ) ఉంచాలని,జిల్లాలోని నిర్ధారిత మరియు అనుమానిత క్యాన్సర్ కేసులను వైద్యాధికారులు పరీక్షించి ఎన్సిడీ పోర్టల్‌లో నమోదు (అప్డేట్ ) చేయాలని,చికిత్సలో ఉన్న ప్రతి రోగిని ప్రతినెలా ఫాలోఅప్ చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా ఎన్సిడీ టీం సభ్యులు పాల్గొన్నారు.